
# మా మావ బంగారం

–కె.కె. భాగ్యశ్రీ




పచ్చని ప్రకృతికాంత ఒడిలో, పక్షుల కిలకిలారావాల మధ్య, సెలయేటి నీటిలో జలకాలాడుతున్నారా యువజంట.

ఆ జంట కూడా ప్రకృతిలో ఓ భాగమా అన్నట్లుంది వారిద్దరినీ చూస్తే..

ఆ జంటలో చిన్నదాని పేరు చుక్కి. చిన్నోడి పేరు రాజయ్య. వారిద్దరూ ఆ కొండల్లోని ఓ గిరిజన గూడానికి చెందినవారు.

పేరుకు తగినట్లుగానే పొరపాటున నేలకు రాలిన తారకలా, మంచి గంధపు చెక్కలా, మరువపుకాడలా నాజూగ్గా, అందంగా ఉంటుంది.

విశాలమైన నేత్రాలు, సంపెంగలాగ మొనతేలిన నాసిక, చెక్కుటద్దాల్లాంటి చెక్కిళ్లు, చిగురుటాకుల్లాంటి అధరాలు. నునుపైన మెడ.

ఇంకా క్రిందికి దిగితే హిమాలయాలను సవాల్ చేస్తున్నట్లుండే ఎత్తయిన స్తనద్వయం. చూపరులకు మతిచెడేంత సౌందర్యం ఆ అమృతభాండాలవి.

బలిష్టమైన ఆరడుగుల శరీరం, చురుకైన కళ్లు, సూదంటురాయంటి చూపులు.

ఇద్దరూ ఒకరిమీద ఒకరు నీళ్లు జల్లుకుంటూ ఆనందంగా కేరింతలు కొడ్తున్నారు.

తడిసిన నీటిలో ఆమె మేను మంచుకు తడిసిన గులాబీలా అందాలు వెదజల్లుతోంది.


ఒంటినిండా మంచి ముత్యాల్లా నీటి బిందువులు.

తడిసిన బట్టల్లోంచి ఆమె ఎత్తుపల్లాలతన్ని వెర్రెక్కిస్తున్నాయి.

''సుక్కీ..నిన్నిట్టా సూత్తంటే..నాకు..నాకు..!''

''ఆ!..నీకు..ఏటయినాది మావా! సెప్పు..!'' కవ్వించింది చుక్కి.

''నిన్నేటేటో సెయ్యాలని అనిపిత్తా వుందే..!'' కసిగా కైపెక్కిన కళ్లతో చెప్పాడు రాజయ్య.



శరీరానికంతటికీ గరిమనాభిలా లోతైన నాభీ సౌందర్యం.

తుమ్మెదరెక్కల్లాంటి నల్లని శిరోజాలు.


ఆమెను ఉన్నదున్నట్లు వర్ణించడం ఏ కవికీ చేతగాని పని. అంత అద్భుతమైన అందం.

ఇంక ఆ యువకుడేం ఆమెకు తీసిపోలేదు.

ఈసారి సిగ్గుపడింది చుక్కి.

''అయ్యన్నీ మనువైన తరువాతే...నీ ఎదవ్వేసాలేవీ ఇప్పుడు కాదు..'' సున్నితంగా వారించింది అతన్ని.

''ఇలా నిన్ను సూత్తే ఆ బెమ్మకైనా గుబులుపుట్టాలే...'' అతని కన్నుల్లో విరబూసిన కాంక్షామందారాలు.



**A కార్టూన్**

''ఇట్టాగయితే నీతో మాట్టాడనంతే....!'' నీళ్లల్లోంచి బయటకు వచ్చింది చుక్కి. ఆమె వెన కాలే తను కూడా గట్టుమీదికి చేరాడు రాజయ్య.

''ఏనాటికైనా ఇయ్యన్నీ నా సొంతవేనే..!'' గభాల్న ఆమెను కౌగలించుకున్నాడు.

''సీ..సీ..వొదులు..ఎవ్వరైనా సూత్తే ఏటను కుంటారు!'' అంటూ అతన్ని దూరంగా నెట్టిం దామె.

ఆమె తడబాటును గమనించిన అతడు పక పకా నవ్వుతూ ఆమెను చేజిక్కించుకునేందుకు ముందుకు ఒరిగాడు.

అతనికందకుండా పరుగెత్తసాగిందామె తను కూడా అతని నవ్వులో శృతి కలిపింది.

ఆ ఇద్దరి కేరింతలు ఆ కొండలలో ప్రతిధ్వనించసాగాయి.

ఒకరి వెనకాల ఒకరు పరుగులు తీయడాన్ని రెండు కళ్లు క్రోధంతో తిలకించసాగాయి.

ఆ కళ్ళు ఎవరివో కావు, చుక్కి తండ్రి వీరన్నవి.

★★★

''ఆగు..!'' తండ్రి గర్జన విని గుమ్మంలోకి అడుగిడుతున్న చుక్కి ఉలిక్కిపడింది.

''ఏటే! నువ్వు సేత్తున్నపని..సిగ్గెయ్యలా నీకు ఆ రాజిగాడితో కలసి అట్టా పరాసికాలాడ్డానికి...!'' నిలదీశాడు వీరన్న ఆమెను.

''నానేం తప్పు పని సేయలేదు..నాను, రాజయ్య పేవించుకున్నాం..ఇద్దరం మనువాడాలని అనుకున్నాం..ఇందులో తప్పేటో నాకరదం కానేదు..!'' తండ్రి ప్రశ్నకి ధైర్యంగానే సమాధానం చెప్పింది చుక్కి.

''అలా అయితే నా మాట కూడా ఇనుకో...నాను నీకో సమ్మందం సూసినాను...ఆడు ఎవరోకాదు..మన నారాయుడి కొడుకు నాగులుగాడు. నువ్వు నామాట ఇనకపోతే గూడెపు ఆసారం పెకారం రాజయ్య, నాగులు ఈల్లిద్దరిలో ఎవురెక్కువ ఓలిత్తారో ఆరికే నిన్నిచ్చి కట్టబెడ్తాం..ఏం అరదమైందా...!'' గుడ్లురిమాడు వీరన్న.

బెదిరిపోయిన లేడిలా తన అందమైన కళ్లను టపటపలాడిస్తూ అలాగేనన్నట్లు తలూపింది చుక్కి.

''తన రాజయ్యకి తనంటే పానం..తప్పకుండా ఆడే ఎక్కూ ఓలిత్తాడు..!'' అనుకుంటూ అప్పుడే తమిద్దరికీ పెళ్లయి, చక్కగా సంసారం చేస్తున్నట్లు తీపి ఊహల్లో తేలిపోసాగింది ఆమె.

ఓలి అంటే ఆడపిల్ల తండ్రికి మగపిల్లాడి వైపువారు ఇచ్చే కట్నం...

అంటే ఒక రకంగా కన్యాశుల్కం అన్నమాట.

ఓలిరూపంలో కొన్ని పశువులను అంటే ఆవులు, గేదెలు, మేకలు ఏమైనా కావచ్చు. కొంత డబ్బును ఇవ్వటం వారి ఆనవాయితీ.

ఇలాంటి ఆచారాలు కొన్ని గిరిజన జాతుల్లో ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

అనుకున్నట్లుగా ఆ మర్నాడే పంచాయితీ ఏర్పాటు చేయబడింది గూడెంలోని మర్రిచెట్టుక్రింద.

గూడెపు పెద్ద మల్లయ్య ఒక పెద్ద కర్రకుర్చీలో కూర్చుని ఉన్నాడు.

అతని ముందు చేతులు కట్టుకుని నిలబడి ఉన్నారు వీరన్న, రాజయ్య, నాగులు...చుక్కి..ఇంకా ఆ గూడెంలో ప్రజలు.

''ఊ! ఇప్పుడు సెప్పు..ఈరన్నా..ఎవురెక్కువ ఓలిత్తే ఆల్లకే నీ కూతుర్నిచ్చి పెల్లి సేత్తానంటావు..అంతేగందా..!'' మీసం దువ్వుకుంటూ అడిగాడు మల్లయ్య.

''అంతేగందా..అంతే దొరా..మనగూడెపు ఆసారం పెకారం అలాగే సెయ్యాలి కూడానూ...'' వినయంగా చేతులు కట్టుకుని చెప్పాడు వీరన్న.

''అయితే ఇప్పుడు సెప్పండి..ఎవురెవురు ఎంతెంతిత్తారో..!'' ప్రశ్నించాడు మల్లయ్య. ముందుగా రాజయ్యే నోరిప్పాడు.

''నాను..నాలుగు మేకలు..ఓ వెయ్యి రూపాయలు ఇచ్చుకోగలను దొరా..! అంతకుమించి నానిచ్చుకోలేను..!'' అన్నాడు రాజయ్య.

''నాను ఓ పదిమేకలు..ఓ పదేనొందలు ఇత్తాను..!'' అన్నాడు నాగులు.

''ఏం రాజయ్యా! నువ్వేటంతావు..నాగులుమాట ఇన్నావుగందా..ఆడికన్నా నువ్వెక్కువ ఇవ్వదలిస్తే సుక్కి నీదవుతాది..!'' తిరిగి అడిగాడు మల్లయ్య.

రాజయ్య ఏం మాట్లాడలేదు. చుక్కికి ఆందోళనగా ఉంది రాజయ్య మౌనం చూసి. తను నాగులు పాలు కాక తప్పేట్టు లేదనుకుంది ఆమె. నాగులుకన్నా రాజయ్యకే ఆస్తి ఎక్కువుంది ఈ ఊర్లో...మరి ఎందుచేత ఇవ్వలేనంటున్నాడో ఆమెకి అర్థం కాలేదు.

''రాజయ్యకన్నా నానే ఓలెక్కువ ఇత్తానంటన్నాను గందా..రాజయ్యకూడా పల్లకుండిపోనాడు...అందుసేత నానే సుక్కిని మనువాడాల..'' కోరమీసం దువ్వుకుంటూ చెప్పాడు నాగులు.

''ఏం రాజయ్యా..నీ ఆఖరి మాట ఇదేనా..!'' మళ్లీ రెట్టించాడు మల్లియ్య.

''అంతేదొరా..బగమంతుడు సుక్కిని నాగులుగాడి పెల్లాం అవమని రాసిపెట్టాడంతే..!'' బుర్రదించుకుని జనాన్ని తోసుకుంటూ కనుమరుగయిపోయాడు రాజయ్య.

కోటి ఆశల విహంగాలు ఒక్కసారిగా తెగిపోయి, నేలకూలిన పక్షిలా ఉంది చుక్కి పరిస్థితి.

''తను..రాజయ్య..ఎంతగా ప్రేమించుకున్నాం...ఎన్ని ఊసులాడుకున్నాం..ఎంతగా ఆటలాడుకున్నాం..అయ్యన్నీ..అయ్యన్నీ..నీటిపైన రాసిన రాత లేనా!'' చుక్కి గుండె దుఃఖంతో బరువెక్కింది.

మనస్సులో మంటలు పెట్టినట్లుగా ఉంది ఆమెకీ విషయం.

''సీ....తనా నాగులుగాడిని మనువాడాలా..నల్లగా తుమ్మమొద్దులా ఉన్న ఆడెక్కడ..పచ్చగా, సేమంతి పువ్వులా నిగనిగలాడిపోయే తనెక్కడ...!'' ఆమె మనసులో బాధ సుడులు తిరుగుతోంది. నాగుల్ని, తనని కలిపి జంటగా ఊహించుకుంటే.

కాని తప్పదు..గ్రామ పెద్దలు, తండ్రి కలిసి చేసిన నిర్ణయానికి తలొగ్గవలసిందే.

మరోవారం రోజులకే నాగులుకీ, చుక్కికీ ఫెళ్లున పెళ్లయిపోయింది.

ఎక్కువ ఓలిచ్చాడని నాగులుకి అల్లుడి మర్యాదలు ఘనంగానే చేశాడు వీరన్న.

ఆరోజు చుక్కి, నాగులుల తొలిరాత్రి.

చుక్కి తట్టుకోలేకపోతోంది. అందునా ఆరోజే మొదటిరాత్రంటే ఆమెకు అంతులేని వేదనగా ఉంది.

గంధపుచెక్కలాంటి తన శరీరాన్ని, కరినాగులా నాగులు చుట్టుకుంటాడన్న ఊహే ఆమె భరించలేకపోతోంది.

చుక్కిని చక్కగా అలంకరించారు ఆడంగులం

**A జోక్స్**

**కాన్పు**

''మీ అక్కయ్య కాన్పు అయ్యేంత వరకూ నాకు వంట చేసి పెట్టొచ్చుగా'' అన్నాడు బావ.

''సారీ బావా! ఆ తర్వాత నేను డెలివరీకి వెళ్లాల్సి వుంటుంది'' ఠక్కున చెప్పిందా మరదలు.

– బి.నాగబాబు(హైదరాబాద్)

★★★

**ఎత్తులు**

''నీఎత్తులు చాలా బావున్నాయి సుశీ''

''నా ఎత్తులు చాలా బావున్నాయని మీకు ఇప్పుడే తెలిసిందాండీ?''

''లేదు...గడచిన ఆదివారమే నీతో చెస్ ఆట ఆడి ఓడినప్పుడే నీ ఎత్తులు చాలా బావున్నాయని తెలుసుకున్నాను''

– బి.వి.మహేశ్వర రెడ్డి (పెద్ద వెంతుర్ల)

దరూ..ఆమె సిగనిండా అపరిమితమైన సుగంధాలు వెదజల్లే అడవిమల్లెల్ని అలంకరించారు. ఒంటినిండా సుగంధ లేపనాలు పూశారు.

''అయినా మన పిచ్చిగాని..ఇయ్యన్నీ ఉంచుతాడంటావా నాగులుగోడు..ఆడసలే తొందరమనిషి..సుక్కిని అమాంతం వాటెయ్యడూ..!'' అందరి వికవికలు, పకపకల మధ్య చుక్కిని లోపలికి తోశారు.

అందంగా అలంకరించబడి ఉందా గుడిసె..గుడిసెనిండా పూలతోరణాలు వ్రేలాడదీసారు. పట్టెమంచం మీద దుప్పటి పరచి రంగురంగుల సువాసనా భరితమైన పూలను జల్లారు..చుట్టూ పెట్టిన పళ్లు..ఫలహారాలు..

చాలా ఆకర్షణీయంగా ఉందా వాతావరణం.

అవేమీ చుక్కిని ఆకట్టుకోలేకపోయాయి.

ఆమె అంతరంగం దుఃఖ తరంగితమైంది.

''సుక్కీ!'' పిలిచాడు నాగులు ఆమెను.

బిక్కచచ్చిపోయింది చుక్కి ఆ పిలుపుకి.

''సుక్కీ!'' మరోసారి పిలిచాడు నాగులు. అంత మోటు మనిషి కంఠంలో అంతులేని మార్దవం. వణికిపోయింది చుక్కి నాగులు దగ్గరగా వస్తుంటే.

''నాకు తెలుసే..నువ్వా రాజిగోడిని పేవించావని..కాని నాకు సిన్నప్పటి నుండీ నువ్వంటే పానవే..నిన్ను ఈడ..ఈగుండెల్లో దాసుకున్నానే..నీతో ఏనాడూ సెప్పనే దంతే..నాను కూడా మడిసినేనే..నీకు నా మీద పూర్తిగా మనసయ్యేవరకు..నాను నీకు దూరంగానే ఉంటానే..నీ ఇట్టం నేకుండా నీ మీద సెయ్యెయ్యనే..నా మాట నమ్ము..!'' అంటూ నేలమీద పడుకున్నాడు. వెంటనే నిద్రలోకి జారిపోయాడు నాగులు.

ఒక్కసారిగా తన చెవులను తానే నమ్మలేకపోయింది చుక్కి. రాగానే మీదపడి మొరటుగా ముద్దుల్లో ముంచెత్తి, కర్కశంగా తనను అనుభవిస్తాడేమో అని ఊహించిందామె.

దానికి విరుద్ధంగా జరగడం ఆమెకు ఆశ్చర్యాన్ని కలగించడంతోపాటు, అంతు లేని ఆనందాన్నిచ్చింది.

ఆమె నిశ్చింతగా నిద్రపోయింది ఆరాత్రి.

తెల్లవారి అమ్మలక్కలందరూ ఆమెను చూసి ఆశ్చర్యపోయారు. పూలు నలగలేదు, గాజులు విరగలేదు, బొట్టు కూడా చెదరలేదు కనీసం.


వారిద్దరి మధ్యనా ఏం జరగలేదని మాత్రం గ్రహించారందరూ.

ఇదివరకు చుక్కికి, రాజిగాడికి మధ్య నడిచిన ప్రేమ వ్యవహారమంతా వీళ్లకి తెలుసు కాబట్టి వీళ్లిద్దరి మధ్యన ఏం జరిగుండదని వాళ్లు గ్రహించారు కూడా.

ఇలాగ ఒక నాలుగురోజులు గడిచాయి.

ముందు వెనక, ఎవరూ లేని వాడు నాగులు. అందుకే కొత్తపెళ్లి కూతురైనా చుక్కికి ఇంట్లో పని తప్పలేదు.

చుక్కి వంట చేసి పెట్టడం, నాగులు మౌనంగా భోజనం చేసి అడవిలోకి పోవటం రోజువారి కార్యక్రమంగా జరుగు




తోంది.

అడవిలోకి వెళ్లి తేనె, ఇప్పపూలు మొదలైనవి సేకరించుకొచ్చేవాడు.

గిరిజనులందరికీ అదే వృత్తి. సేకరించినవన్నీ ఒకచోట పోగుచేసి మొత్తంగా బస్తీకి తీసుకెళ్లి అమ్ముతారు. వ్యవసాయం, పశువుల పెంపకం మొదలైనవి కూడా అక్కడి జీవనాధారాలు.

నాగులు కూడా ఉన్న కాస్తంత పొలాన్ని సాగుచేస్తూ, తేనె, ఇప్పపూలు కూడా కూడగట్టేవాడు.

అలా ఉదయం పోయిన మనిషి ఏ రాత్రికో ఇంటికి చేరడం–చుక్కి పెట్టిన కూడు తిని నిద్రపోయేవాడు.

కొత్తదంపతులైనా సరే వారి మధ్యనుండవలసిన ఆప్యాయతానురాగాలు, మోహావేశాలు ఏవీ వారిద్దరి మధ్యన లేవు.

ఒకరికొకరు అపరిచితుల్లా బ్రతుకుతున్నారా అనిపిస్తుంది వారిని చూస్తే.

ఆరోజు చుక్కి నీళ్లు తేవడానికని ఊరి మధ్యనున్న పెద్ద బావి దగ్గరకు వెళ్లింది. ఊరందరూ మంచి నీరక్కడి నుంచే తెచ్చుకుంటారు.

నీళ్లు పట్టుకుని ఇంటికి తిరిగొస్తోంది చుక్కి. ఆ దారంతా కొంచెం ఇరుగ్గా ఉంటుంది. అది మిట్టమధ్యాహ్నం కాబట్టి నిర్మానుష్యంగా ఉంది ఆ ప్రాంతమంతా.

**మెల్లగా శబ్దంకాకుండా లేచి తన బట్టలు కొన్నింటిని ఒక గుడ్డలో మూటకట్టుకుంది. ఆ తరువాత పెట్టె తెరచి అందులో ఉన్న అయిదువందలు కూడా తీసి కొంగున ముడేసుకుంది.ఎవరూ చూడలేదని నిర్ధారించుకుని గబగబ కొంగు తలమీంచి లాక్కుని చీకట్లోకి దారి తీసింది. వెన్నెల రాత్రి కావటం మూలాన పుచ్చపువ్వులా విరబూసిన ఆ వెన్నెట్లో ఎప్పుడూ వారు కలుసుకునే పున్నాగ చెట్టుక్రిందికి చేరుతుంది చుక్కి.**

అలా వస్తున్న ఆమె హఠాత్తుగా, ఎదురుగా ఎవరో రావటం చూసి చటుక్కున తలమీదికెత్తింది.

ఎదురుగా రాజయ్య.

ఆమె ఒక్కసారి ఆనంద పరవశురాలైంది. కాని అంతలోనే డీలాపడిపోయింది.

''నీ...నీ..ఆడిని సూడగానే ఎందుకట్టా అయ్యింది తను? తానిపుడింకోరి పెళ్లాం..!'' అన్న సంగతి గుర్తొచ్చి ఆమె ఒక్క క్షణం తత్తరపడింది.

''సుక్కీ..ఎట్టా ఉండావే...నీ గేపకాలతో నాను ఇట్టా అల్లాడిపోతంటే..నువ్వు మాత్తరం సుకంగా కాపరం సేత్తన్నావు కదూ!'' రాజయ్య గొంతు వణికింది.

''నేదు! రాజయ్యా..నువ్వు అనుకుంటున్నట్టుగా నానేవీ హాయిగా లేను..పొద్దత్తమానూ..నీదానే..!'' వెక్కి వెక్కి ఏడ్చింది చుక్కి.

ఊరుకోమన్నట్లుగా ఆమె భుజం తట్టి ఆమెను ఊరడించాడతను.

''సూడు సుక్కీ! మనిద్దరం సుకంగా ఉండాలంటే నానో దారి ఆలోసింసాను..నాన్సెప్పినట్టినుకుంటే ఇక మీద మన బతుకులు సుకంగా గడిసిపోతాయి..!'' అని ఆమె చెవిలో ఏదో గుసగుసలాడాడు రాజయ్య.

ఒక్క క్షణం చిత్తరువులా నిలిచిపోయింది చుక్కి అతను చెప్పిన సంగతివిని.

ఆమె సంశయాన్ని కనిపెట్టినట్లు చిర్నవ్వు నవ్వాడు రాజయ్య.

''తప్పదే! మనిద్దరం సంతోసంగా ఉండాలంటే ఇలాగే సెయ్యాలేమరి..!'' ఆమెని ప్రోత్సహించాడు రాజయ్య.

అలాగేనన్నట్లుగా మౌనంగా ఇంటిదారి పట్టింది.

ఆ రాత్రి నాగులు వేగంగానే ఇంటికొచ్చాడు. రాగానే తన చేతి సంచి చుక్కికిచ్చాడు.

''సుక్కీ! అందులో ఉన్న పొట్లాలు తీసుకెళ్లి దాసవే!'' అన్నాడు.

''అన్నట్లు..మర్సేపోయాను..సరుకమ్మిన డబ్బే ఇది..ఆ పొట్లాలతో పాటు ఈ అయిదొందలు కూడా దాసు..'' అంటూ ఆమె చేతికి అయిదొందల రూపాయలు ఇచ్చాడు.

మౌనంగా వాటిని అందుకుని పెట్లో భద్రపరిచిందామె.

నాగులు భోజనం పూర్తిచేసి వేళ్లు నాక్కుంటూ అన్నాడు. ''సేపల పులుసు మారుసిగా ఉందే..నీసేత్తే ఏటి పెట్టినా అమురుతవే..నే..సుక్కీ..!'' అంటూ తృప్తిగా త్రేన్చాడు.

అతను వేళ్లు నాక్కున్న తీరుకీ, త్రేవ్మన్న విధానానికీ చుక్కికి అసహ్యం వేసింది..'మాసెడ్డ మోటమడిసి..!' అనుకుంది మనస్సులో.

వంట సామానంతా సర్ది మంచం మీద నడుం వాల్చింది.

అర్ధరాత్రి దాటాక లేచి చూసింది చుక్కి. నాగులు క్రింద నేలమీదపడి నిద్రపోతున్నాడు.

మెల్లగా శబ్దంకాకుండా లేచి తన బట్టలు కొన్నింటిని ఒక గుడ్డలో మూటకట్టుకుంది.

ఆ తరువాత పెట్టె తెరచి అందులో ఉన్న అయిదువందలు కూడా తీసి కొంగున ముడేసుకుంది.

ఎవరూ చూడలేదని నిర్ధారించుకుని గబగబ కొంగు తలమీంచి లాక్కుని చీకట్లోకి దారి తీసింది. ఆరోజు రాజయ్య, చుక్కి కలిసి ఎటైనా పారిపోయి వాళ్ల జీవితం వాళ్లు గడపాలని నిర్ణయించుకున్నారు.

వెన్నెల రాత్రి కావటం మూలాన పుచ్చపువ్వులా విరబూసిన ఆ వెన్నెల్లో ఎప్పుడూ వారు కలుసుకునే పున్నాగ చెట్టుక్రిందికి చేరుకుంది చుక్కి.

చెట్టాబట్టా లేసుకుని దారంట నడిచి బస్తీకి పోవాలని వారి ఊహ.

రేప్పొద్దున గూడెంలో జనాలందరూ తామిద్దరి గురించి ఏమనుకుంటారో నన్న భయం ఆమెను పట్టి పీడిస్తోంది.

''అయినా ఎవ్వరేలా అనుకుంటే తమకేటి? తను, తన రాజయ్య బాగుండాల...అంతే?'' చుక్కిలోని స్వార్థం ఆ కొద్దిపాటి విచక్షణను చంపేసింది.

కాలం కరుగుతూనే ఉంది. అయినా రాజయ్య జాడ లేదు.

ఇంక నిరీక్షించే ఓపిక లేక మెల్లిగా నడుచుకుంటూ ఇంటికి చేరింది. దొడ్డి తలుపు తీసుకుని ఇంట్లోకి వచ్చిన ఆమెకు మొద్దునిద్రపోతున్న నాగులు కనిపించాడు.

తననెవరూ గమనించలేదన్న విషయం గ్రహించాక ఆమె మనసు కుదుటపడింది.

★★★


చుక్కికి రాత్రంతా నిద్రలేకపోవటం నుండి తెలివొచ్చేసరికి తెల్లగా తెల్లారిపోయింది.

నాగులు అప్పటికే అడవికి పోయేందుకు తయారుగా ఉన్నాడు. వెళ్లేముందు చుక్కి దగ్గరగా వచ్చాడు.

''ఇలా సూడు సుక్కీ! రేతిరి నువ్వు బయటకు ఎల్లటం నాను సూశాను. నువ్వేడకెల్లావో..ఎందుకెల్లావో..నాను అరదం సేసుకోగలను...కానీ ఆడెంతకీ రాకపోవటం నుండి నువ్వీడకి తిరిగొచ్చేసినావు. నీకంత ఇట్టం లేకుండా నా కాడుండటం కూడా సబవుకాదు..నీ బతుకు నీఇట్టం..నీ మనసుకి నచ్చినోడితో నువ్వేటికయినా ఎల్లు..అసల్నీకు ఆడిమీద మనసైందని ఎరిగినా నిన్ను మనువాడ్డం నాదే తప్పు. నీమీద ఇట్టం సంపుకోలేక.. నిన్ను పెల్లి సేసుకున్నాను గానీ..నీ మనసు కట్టపెట్టాలని గాదే..!'' నాగులు కళ్లల్లో నీళ్లు.

తమ గురించి అంతా కనిపెట్టేశాడన్న సంగతి గ్రహించింది చుక్కి అతని మాటల వలన.

''నీమీదిట్టంతోనే..నాను బరాయించలేనంత ఓలి కూడా ఇవ్వడానికి కూడా సిద్దపడినాను..మా తాత నాకిచ్చిన పొలమంతా మల్లయ్యదొరకాడ తాకట్టెట్టినాను. ఆ డబ్బుతోనే కొంత మీనాన్నకి ఓలిచ్చి కొంత డబ్బు పెట్టి నిన్న బస్తీ




నుండి నీకీ తెల్లసీర..ఈ ఎండి మువ్వల పట్టీలు కొనితెచ్చానే..నీ అందాల పాదాలకీటిని తొడిగితే, ఈటికీ అందమొత్తాదే..అందుకే..నువ్వెల్లిపోయేటప్పుడు ఈసీర..గజ్జెలు కూడా అట్టుకెల్లిపో..ఆడు, నువ్వు ఏడున్నా సల్లగా ఉండాల..ఇయి నీకు నా కానుకనుకోవే..'' నాగులు కంఠం రుద్ధమైంది.

పెట్టెలోంచి చీర, వెండి గజ్జెలు తీసి ఆమె చేతిలో పెట్టి వెనక్కు తిరిగి చూడకుండా వెళ్లిపోయాడు నాగులు.

అతనలా బాధ పడడం చుక్కికి ఎందుకో కష్టమనిపించింది. అయినా తప్పదు.

పనంతా పూర్తి చేసి, బావి నుండి నీరు తేవడానికి బయలుదేరింది. తోవలో తోపు లోంచి ఏవో మాటలు వినిపించాయి.

అది రాజయ్య గొంతుగా గుర్తించి ఆగింది చుక్కి.

''సీ..నిన్న గొప్ప అవకాసం సేజారిపోనాదిరా..సుక్కిని లేపుకొని పోడానికని అన్ని ఏర్పాట్లు సేసినాను..ఇంతలో రేతిరికి మాయమ్మకి అనుకోకుండా మాయదారి జొరం వొచ్చి పడిపోనాది..అందుకని ఆగిపోవాల్సి వొచ్చినాదిరా..'' రాజయ్య చెప్తున్నాడెవరితోనో.

''అయితే! నువ్వు..సుక్కి పారిపోయి మనువాడతారా!'' ఇంకొక గొంతు రాజయ్య నేస్తగాడు సుబ్బడిది.

''అహహ! అహహ..'' పడీ పడీ నవ్వసాగాడు రాజయ్య..

''ఎందుకలా నవ్వుతావు..!'' అడిగాడు సుబ్బడు.

''మనువా..దాన్నా..మనువోడీవోడినయితే..అయ్యేలే నాగులుగోడి కన్నా ఎక్కువోలిచ్చి దాన్ని పెల్లి సేసుకుందును..'' రాజయ్య మాటలకి ఉలిక్కిపడింది సుక్కి.

''ఎన్నాల్లబట్టో నాకు దానిమీద కోరికరా..దాని వొయసు పొంగులన్నీ..నన్నూరిత్తన్నాయిరా..దాన్నోపాలి అనుబవించి దాని మానాన దాన్నొదిలేసి నాను ఈడికి ఒచ్చేత్తాను. పక్కూరి సింగన్నదొర అల్ల ఆసారం పెకారం నాకు ఎదురు కట్నమిచ్చి అల్లమ్మాయిని నాకిత్తానని కబురెట్టాడు. దీన్ని మించిపోయిన అందంట ఆ పిల్లది..అంత అందమైన పిల్లకోరి వత్తుంటే దీన్నెవుడు మనువాడ్తాడు. సుక్కి అందాల్ని కసిదీరా నలిపిపారెయ్యాలని ఉందిరానాకు..కండపట్టిన జాంకాయలా నన్నుకవ్విత్తోంది...ఎట్టాగైనా ఇయ్యాలదాన్ని లేపుకుపోయి, నలిపిపారెయ్యాల'' రాజయ్య గొంతులో అంతులేని గోరిక బుసలు కొడుతోంది.

తను నించున్న చోట భూమి కంపించినట్లుగా వణికిపోయింది చుక్కి.

''సీ.. బయటికి తనంటే ప్రేమ నటించి ఎంత కుల్లుకడుపులో దాసుకున్నాడు. ఇంకా నయం. నిన్నాడురాకపోవటమే మంచిదయింది...లేకపోతే తన బతుకు కుక్కలు సింపిన ఇత్తరి అయిపోయేది..సీ..ఇలాంటోడికోసవా..తను బంగారంనాంటి పెనిమిటిని ఒగ్గేసి పరుగల్దీసింది..కట్టుకున్న పెల్లాన్నయినా ఆడు తననెంత గౌరవంగా సూశాడు..తన్నా బగమంతుడు కూడా సెమించడు...

తనమావ పాదాలు..తనకన్నీటితో కడిగితే కాని తన పాపానికి ఇరుగుడు లేదు..'' కుమిలిపోతూ ఇంటికొచ్చింది చుక్కి.

సాయంత్రం నాగులు వొచ్చే వేళకి అందంగా ముస్తాబయ్యింది చుక్కి. అతను తెచ్చిన తెల్లచీర కట్టుకుని, కాళ్లకు పట్టీలు పెట్టుకుంది. తలనిండా మల్లెలు పెట్టుకుంది.

అభిసారికలా ఉంది చుక్కి.

ఇంటికొచ్చిన నాగులు ఇంటి దగ్గర చుక్కి ఉండటం చూసి ఆశ్చర్యపోయాడు.

అతనొచ్చేసరికి ఆమె వెళ్లిపోయుంటుందని అతనూహించాడు.

కాని రాగానే శృంగారదేవతలా ఎదురొచ్చిన పెళ్లాన్ని చూసి ఆనందంతో పొంగిపోయాడు.

అతని కాళ్లమీద పడిపోయింది చుక్కి ఒక్క ఉదుటున.

''నన్ను సెమించు మావా! నీ మనసు తెలుసుకోకుండా, నీకు అన్నేయం సెయ్యాలని అనుకున్నాను. నీ ఇట్టం వొచ్చిన సిచ్చెయి మావా!'' అతని పాదాలు ఆమె కన్నీటితో తడిసిపోతున్నాయి. జరిగినదంతా ఏడుస్తూనే వివరించిందతనికి.

''అయితే..నీకు తగ్గసిచ్చేయ వొలసిందే..'' అదోలా ఉంది నాగులు కంఠం. ఇంతకు ముందెన్నడూ అతని గొంతలా వినిపించలేదు చుక్కికి.

''తనని కోసినా..తన తప్పు తీరిపోదు..'' అనుకుంది బాధగా.

అంతే! ఒక్కసారిగా ఆమెను తన గుండెలకి అదుముకున్నాడు నాగులు.

ఇష్టపూర్వకంగా అతని కౌగిట్లో ఒదిగిపోయిందామె. చుక్కిని మంచం మీదికి చేర్చాడు నాగులు.

అపార్థాలు తీరి, అనురాగం పెరిగిన వారి సమాగమాన్ని చంద్రుడు ఎంతో ఆనందంగా తిలకిస్తున్నాడు కిటికీలోంచి.

మనస్ఫూర్తిగా అతనిలో కరిగిపోతూ...తనని తాను ఇష్టంగా అర్పించుకుంటూ అనుకుంది చుక్కి ''మా మావ బంగారం..'' అని.

★